ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 16 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 26 ఏప్రిల్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



## కెన్యాలో వరద బీభత్సం
### 38 మంది మృతి

కిటెంగెలా, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం): కెన్యాను భారీ వర్షాలు ముంచెత్తాయి. కెన్యాలో వరదలు విధ్వంసం సృష్టించడంతో 38 మంది మృతి చెందారు. జనజీవనం పూర్తిగా స్థంబించిపోయింది. గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలకు కారణంగా అనేక ప్రాంతాల్లో నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. నదుల నీరంతా నివాస ప్రాంతాల్లోకి రావడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. చాలా వరకు లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. లక్ష మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారని అధికారులు చెబుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వీదుల్లోకి వరద నీరు ప్రవహించడంతో కొన్ని ప్రాంతాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. కిటెంగెలాలోని ..మిగతా 2లో

## కాంగ్రెస్ వారసత్వ పన్ను తీసుకురావాలని చూస్తోంది

నాడు రాజీవ్ గాంధీ వారసత్వ పన్నును రద్దుచేశారు

మతప్రాతిపదికన విభజనతో దేశాన్ని విచ్ఛిన్నం చేసింది

నామ్‌దార్లు.. కామ్‌దార్‌లను అవమానించడం కొత్తేమీ కాదు

"వారతస్వ పన్ను" వ్యాఖ్యలపై ప్రధాని ఘాటు విమర్శలు



మొరెనా, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ నాయకులు విమర్శల తీవ్రత పెంచారు. ఇప్పటికే రాహుల్ గాంధీ చేసిన "సంపద పునర్విభజన", శామ్ పిట్రోడా చేసిన "వారతస్వ పన్ను" వ్యాఖ్యలపై ప్రధాని ఘాటుగా స్పంది స్తున్నారు. అన్ని రాష్ట్రాల ఎన్నికల ర్యాలీల్లో ఈ ప్రస్తావననే ముందుకు తీసుకు వస్తున్నారు. తాజాగా మరోసారి వారసత్వ పన్నుపై ప్రధాని నరేంద్రమోడీ మధ్యప్రదేశ్ మొరెనాలోని ఎన్నికల ర్యాలీలో ప్రస్తావిస్తూ, కాంగ్రెస్‌పై సంచలన ఆరోపణలు చేశారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 1984లో మరణిం చిన తర్వాత అధికా రంలోకి వచ్చిన రాజీవ్ గాంధీ, మరణానంతరం ఆమె సందప ప్రభుత్వానికి వెళ్లకుండా ..మిగతా 2లో

## కేరళ సీఎం బీజేపీతో రాజీపడ్డారు

### మోడీ ప్రభుత్వం విజయన్‌పై చర్యలేవి?
### ప్రియాంక గాంధీ తీవ్ర విమర్శలు



వాయనాడ్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం): 2024 లోక్‌సభ ఎన్నికల రెండవ దశ ప్రచార సందడి తగ్గింది. ఏప్రిల్ 26న కేరళలోని వాయనాడ్‌తో సహా 88 స్థానాలకు ఓటింగ్ జరగనుంది. ఇండియా కూటమిలో స్నేహబంధం మరోసారి సడలినట్లు కనిపిస్తోంది. రాహుల్ గాంధీ తర్వాత ప్రియాంక గాంధీ కూడా కేరళ సీఎం పినరయి విజయన్ పై మండిపడ్డారు. సీపీఐ-ఎంకు మద్దతు ఇస్తున్న స్వతంత్ర ఎమ్మెల్యే రాహుల్‌గాంధీకి డీఎన్ఏ పరీక్షలు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్రియాంక స్పందిస్తూ.. జైలుకు వెళ్లకుండా ఉండేందుకు కేరళ సీఎం బీజేపీతో ఒప్పందం చేసుకున్నారని పేర్కొన్నారు. తన సోదరుడు, వయనాడ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రాహుల్‌గాంధీ అనేక కుంభకోణాల్లో తన పేరు వినిపిస్తున్నప్పటికీ, నరేంద్ర మోడీ ప్రభుత్వం విజయన్‌పై చర్యలు తీసుకోవడం లేదని చేసిన ప్రకటనకు కూడా ఆయన మద్దతు తెలిపారు. రాహుల్ గాంధీని నిరంతరం టార్గెట్ చేస్తున్న పినరయి విజయన్ పై ప్రియాంక గాంధీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేరళలో ఏప్రిల్ 26న జరగనున్న రెండో విడత ..మిగతా 2లో

# రిజర్వేషన్లు రద్దుకు మోదీ కుట్ర



### అందుకే 400 సీట్ల రాగం అందుకున్నారు
### వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే..
### బీజేపీకి ఓటు వేస్తే హక్కును కాలరాసుకున్నట్టే
### జిఎస్టీతో ప్రజలపై మోయలేని భారం
### బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్
### గాంధీభవన్‌లో ఆవిష్కరించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం): రిజర్వేషన్లు రద్దుకు ప్రధాని మోదీ కుట్ర చేస్తున్నారని పిసిసి చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందుకే 400 సీట్ల రాగం అందుకున్నారని అన్నారు. పదేండ్ల బీజేపీ పాలనపై గాంధీభవన్‌లో ప్రజాచార్జ్ షీట్‌ను రేవంత్ రెడ్డి విడుదల చేశారు. బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్‌ని కాంగ్రెస్ ఆవిష్కరించింది. పదేళ్ల మోసం- వందేళ్ల విధ్వంసం అంటూ బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ విధానం.. అందుకే 400 సీట్లు కావాలని అంటోంది.. 2/3 మెజారిటీతో రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది.. అంటూ ఆరోపించారు. బిజెపికి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే.. బీజేపీకి ఓటు వేస్తే మీ హక్కును కాలరాసుకున్నట్టే.. అంటూ పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉండాలా, రద్దు కావాలా అనే దానికి.. ఈ ఎన్నికలు రెఫరెండం.. అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి దీపాదాస్ మున్షీ, మంత్రులు కోమటిరెడ్డి, భట్టి ,పొన్నం పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. రిజర్వేషన్లు ఉండాలా.. వద్దా అనే దానికి ఈ లోక్‌సభ ఎన్నికలు రెఫరెండం అని అన్నారు. బీజేపీ ఒక్క సీటు గెలిచినా రిజర్వేషన్ల హక్కులను కాలరాస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను ..మిగతా 2లో

### పదేళ్ల బీజేపీ పాలనలో
## భ్రష్టుపట్టిన దేశం

### అన్ని రంగాల్లో పాలనా వైఫల్యం
### బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళలపై దాడులు
### రూపాయి విలువ దారుణంగా పడిపోయినా చర్యల్లేవు
### నినాదాలతో హోరెత్తించడం తప్ప జరిగింది శూన్యం
### సూర్యాపేట సభలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్



సూర్యాపేట, ఏప్రిల్ 25(ప్రభాత ఉదయం): పదేండ్ల బీజేపీ పాలనలో ఏ వర్గానికి అయినా న్యాయం జరిగిందా అంటే లేదనే చెప్పాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎక్కడ చూసినా మహిళలపై దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దళిత, పేద మహిళలపై దాడులే జరుగుతున్నాయని అన్నారు. దేశ చరిత్రలో ఏనాడు కూడా పడిపోని విధంగా రూపాయి విలువ రూ.83కి పడిపోయిందని తెలిపారు. అంతర్జాతీయంగా ఇదీ భారతదేశ గౌరవం.. ఇది బీజేపీ పరిపాలన ఫలితమని అన్నారు.సూర్యాపేట రోడ్ షోలో కేసీఆర్ మాట్లాడుతూ.. మేక్ ఇన్ ఇండియా, సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్ వంటి పెద్ద పెద్ద నినాదాలు ఇచ్చారు.. వాటి వల్ల ఏమైనా లాభం జరిగిందా అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా 18 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని.. వాటిని ..మిగతా 2లో



## అమరవీరుల స్థూపం వద్దకు రా..

### రాజీనామా పత్రంతో నేను వస్తా.. నువ్వు వస్తావా?
### రాజీనామా లేఖలను ఇద్దరం మేధావుల చేతిలో పెడదాం
### నువ్వు మాట మీద నిలబడే వాడివి అయితే రా!
### సిఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే హరీష్‌రావు సవాల్

హైదరాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం): తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మెదక్ రోడ్ షోలో ఎమ్మెల్యే హరీష్ రావు సంచలన కామెంట్స్ చేశారు. అమరవీల స్థూపం వద్దకు రాజీనామా పత్రంతో తాను వస్తానని.. నువ్వు వస్తావా.. అని ప్రశ్నించారు. ఆగష్టు 15 లోపు రుణమాఫీ చేయడం నిజమైతే, ఆరు హామీలు అమలు చేయడం నిజం అయితే అమరవీరుల స్థూపం వద్దకు రా.. రాజీనామా లేఖలను ఇద్దరం మేధావుల చేతిలో పెడదామన్నారు. నువ్వు చెప్పినవి అమలు చేస్తే తన రాజీనామా లేఖను ఆ మేధావులు, స్పీకర్?కి ఇస్తారు. ఒకవేళ చేయకుంటే నీ రాజీనామా లేఖను గవర్నర్?కు ఇస్తారని తెలిపారు. నువ్వు మాట మీద నిలబడే వాడివి అయితే రా అంటూ సవాల్ విసిరారు. ఉద్యమ కారులు అంటే బిఆర్ఎస్ పార్టీ అని కొనియాడారు. బీఆర్ఎస్ నాయకులను చూస్తే ఎండ కూడా ..మిగతా 2లో

### తెలంగాణలో ముగిసిన
## నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

### రాష్ట్ర వ్యాప్తంగా 547 నామినేషన్లు దాఖలు




హైదరాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ముగిసింది.ఈరోజు ఉదయం వరకు రాష్ట్ర వ్యాప్తంగా 17 పార్లమెంట్ స్థానాలకు 547 మంది అభ్యర్థులు 856 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల సంఘం విడుదల చేసింది. చివరి రోజు కావడంతో భారీగా నామినేషన్లు దాఖలు అయినట్టు తెలుస్తోంది. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ ప్రక్రియ ముగియగా.. మొత్తం 17 స్థానాలకు గాను 600 మందికి పైగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కంటోన్మెంట్ ..మిగతా 2లో



2

### తెలంగాణలో 12 సీట్లు
## గెలవాల్సిందే

### మరోమారు ప్రధానిగా మోదీ రావాలి
### అవినీతిలో కూరుకుపోయిన బిఆర్ఎస్, కాంగ్రెస్
### రఘునందన్‌కు మద్దతుగా సిద్దిపేట సభలో అమిత్ షా

## 13 రాష్ట్రాలకు నేడే రెండో దశ పోలింగ్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం): లోక్‌సభ ఎన్నికల్లో నేడు రెండో దశ పోలింగ్ జరగనుంది. ఈ విడతలో 13 రాష్ట్రాల్లోని మొత్తం 88 లోక్‌సభ స్థానాలకు ఓటింగ్‌ను నిర్వహించను న్నారు. వాస్తావానికి 89 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ నిర్వ హించాల్సి ఉండగా 88 స్థానాల్లోనే పోలింగ్ జరుగుతోంది. ఎందుకంటే.. మధ్యప్రదేశ్‌లోని బేతుల్ స్థానం నుంచి బరిలోకి దిగిన బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అభ్యర్థి అశోక్ భలవి ఏప్రిల్ 9న చనిపోయారు. దీంతో అక్కడ జరగాల్సిన ఎన్నికను కేంద్ర ఎన్నికల సంఘం మూడో దశకు (మే 7వ తేదీకి) వాయిదా వేసింది. రెండో విడతకు సంబంధించిన ఎన్నికల ప్రచారం బుధవారం ..మిగతా 2లో

# దేశంలో గెలిచేది ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వమే

## మహబూబ్ నగర్ ఎంపీ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ



ప్రచారం రథంపై ప్రజలకు నమస్కరిస్తున్న మహబూబ్ నగర్ ఎంపీ బిజెపి అభ్యర్థి డీకే అరుణ



ప్రచారం రథం ముందు మహిళా నాయకురాళ్లతో బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

### పాలమూరులో కమలం భారీ మెజార్టీతో విజయం సాధిస్తుంది ప్రజలు బిజెపి వైపే మొగ్గు

మక్తల్, ఏప్రిల్ 25(ప్రభాత ఉదయం) దేశంలో నరేంద్ర మోడీ పాలనను ప్రజలు విశ్వసిస్తున్నారని మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం ఖాయమని మహబూబ్ నగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డీకే అరుణ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ లోని మక్తల్ నియోజకవర్గం పరిధిలోని మాగనూరు , మాడుమల్, గుండెబల్లూరు, కృష్ణ ,చేగుంట ,కున్సీ ,కొత్తపల్లి ,వరుణ్ మాగనూర్ ,నేరేడ్గం,న సంఘం మండల్ మక్తల్ మండలం, కృష్ణా మండలం, మాగనూరు మండలంలో వివిధ గ్రామాల మీదుగా రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీకే అరుణ మాట్లాడుతూ.. గెలిచేది నరేంద్ర మోడీ వచ్చేది బిజెపి ప్రభుత్వం అన్నారు. పార్ల పాలమూరులో అరుణమ్మ గెలుపు తథ్యం ఇక్కడ అరుణమ్మ గెలిస్తే కేంద్రమంత్రి అవుతుందన్నారు. ఇక్కడ ప్రజలు టిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేస్తే ప్రయోజనం ఉ ఒడదని ప్రజలు ఆలోచించి బిజెపికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం నిధులు నేరుగా ఎంపీ కోటాలో నుంచి వస్తాయని అప్పుడే పాలమూరు అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని అందుకోసం బిజెపిని గెలిపించండన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నాగు రావు నామోజీ , రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి,ఎంపీపీ శ్యామలమ్మ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య , మక్తల్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ కర్ణ స్వామి , జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, జిల్లా కార్యదర్శి కల్మూరి నాగప్ప, బలరాం రెడ్డి ,ఎంపీపీ రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు, మాగనూరు మండల అధ్యక్షులు నారాయణ, కృష్ణా మండల అధ్యక్షులు శ్రీనివాసులు , విస్తారా కార్యదర్శి మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ ,జై నంద రెడ్డి ,అశోక్, కనకరాజు, భాస్కర్ ,భీమ్ రెడ్డి హరీష్, మెర్వం రాజు , గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులు గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు , బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కెన్యాలో వరద బీభత్సం

మొదటి పేజీ తరువాయి...

అథి నదికి వరదలు రావడంతో ఆ చుట్టు ప్రక్కల ఉన్న జనం వరదల్లో బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. తిబా నదికి వరద పోటెత్తడంతో సమీప ప్రాంతాల్లోని ఇళ్లు, వ్యాపార సంస్థల్లోకి నీరు చేరింది. ఈ నది సమీప ప్రాంతాల్లో నివాసముండే 60 కుటుంబాల ప్రజలు నిరాశ్రయులయ్యారు.భారీ వర్షం కారణంగా అనేక ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. వరదల కారణంగా ఇప్పటి వరకూ 38 మంది ప్రాణాలు కోల్పోయారని కెన్యా రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు తెలిపారు. అనేక ప్రాంతాల్లో పంటలు నీట మునగగా..పెద్ద ఎత్తున పశువులు మరణించాయని అధికారులు వెల్లడించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

## అమరవీరుల స్థూపం వద్దకు రా..

మొదటి పేజీ తరువాయి...

బయపడుతున్నది అంటూ తమ శక్తి, స్థాయి గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 25 ఏళ్ళుగా మెదక్?లో గులాబి జెండా ఎగురుతున్నది. ఇతర జెండాలేవీ ఎగురలేదని గుర్తు చేశారు. మెదక్ జిల్లా గులాబి అడ్డా. మళ్ళీ బిఆర్ఎస్ గెలువబోతున్నదని జోస్యం చెప్పారు.10 ఎళ్ళలో కేసీఆర్ ఏం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అడుగుతున్నారు. కేసీఆర్ వల్లనే జిల్లా అయ్యింది. కొత్తగా నిర్మించిన కలెక్టరేట్ భవనం నిర్మించబడిందని చెప్పారు. కాబట్టే నామినేషన్?కు మెదక్?కు వచ్చినట్లు తెలిపారు. మెదక్?ను ఇందిరా గాంధీ అభివృద్ధి చేసిందని పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు. సందర్భం వచ్చినప్పుడల్లా పేగులు మెడలో వేసుకుంటా అంటున్నారు. అలా రాక్షసులు వేసుకుంటారని, సీఎం రేవంత్ తన స్థాయిని తగ్గించుకొని మాట్లాడుతున్నారన్నారు. మెదక్ అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు సీఎం రేవంత్?కు లేదని చెప్పారు. తెలంగాణలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసి, మెడికల్ కాలేజీలు తెచ్చింది కేసీఆర్ అని ఈ సందర్భంగా మరోసారి చెప్పారు. అందమైన నాలుగు లైన్ రహదారి తీసుకు వచ్చింది బీఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ అమలు అని బాండ్ పేపర్ మీద రాసారు. ఇప్పుడు బాండ్ పేపర్ పరువు తీశారు అని ఎద్దేవా చేశారు. ఈ ముఖ్యమంత్రికి తన ఎత్తు గురించి ఉ న్న ధ్యాస రైతుల సమస్య పట్ల లేదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 200 పైగా రైతులు చనిపోయారు. ఆటో కార్మికులు 30 మంది చనిపోయారని.. వారిని పరామర్శించకుండా ఢిల్లీలో తిరుగుతారని కౌంటర్ వేశారు. బిజెపి రఘునందన్ మాటలు నమ్మడమంటే నీళ్లు లేని బావిలో దూకడమే అని విమర్శించారు. దుబ్బాకలో అలాగే మాట్లాడితే అక్కడ ప్రజల బుద్ధి చెప్పారని తెలిపారు. బిజెపి ఏ వర్గాలకు మేలు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ గెలిస్తేనే కాంగ్రెస్ వాళ్ళ మెడలు ఒంచడం సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ వాళ్లను భూమి మీద దించాలంటే వెంకట్రామ రెడ్డిని గెలిపించాలని కోరారు.

## తెలంగాణలో ముగిసిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

మొదటి పేజీ తరువాయి...

అసెంబ్లీ ఉప ఎన్నికకు కూడా నామినేషన్ సమయం నేటితో ముగిసింది. కాగా, దీనికి 13కి పైగా నామినేషన్ల దాఖలు అయినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. దీనికి కూడా ఇవాళ చివరి రోజు కావడంతో భారీగా నామినేషన్లు దాఖలు అయినట్టు సమాచారం. రేపు నామినేషన్ల పరిశీలన, ఈనెల 29వ తేదీన ఉపసంహరణకు గడువు ఉందని అధికారులు వెల్లడించారు.

## కేరళ సీఎం బీజేపీతో రాజీపడ్డారు

మొదటి పేజీ తరువాయి...

లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి బుధవారం తెరపడింది. కేరళలో ప్రచారానికి చివరి రోజున, ప్రముఖ సిపిఎం నాయకుడి పేరు అనేక స్కామ్‌లలో బయటపడిందని, అయితే నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ప్రియాంక ఆరోపించారు. వాయనాడ్ లోక్‌సభ స్థానంలో ఏర్పాటు చేసిన వీధి సమావేశంలో ఆయన ఆరోపించారు, "కేరళ ముఖ్యమంత్రి కూడా రాహుల్ గాంధీపై దాడి చేస్తారు. ఆయన బీజేపీపై దాడి చేయరు. ఒక వ్యక్తి సరైన దాని కోసం పోరాడినప్పుడు, అతనికి వ్యతిరేకంగా అన్ని దుష్ట శక్తులు కూడి వయనాడ్ నుండి మరోసారి కాంగ్రెస్ అభ్యర్థి.మోడీ ప్రభుత్వం చాలా మంది ప్రతిపక్ష నేతలను జైల్లో పెట్టిందని, అయితే కేరళ ముఖ్యమంత్రిపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రియాంక గాంధీ ఆరోపించారు. ఇటీవల, విజయన్ తన ఎన్నికల ర్యాలీలలో పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) సహా అనేక అంశాలపై రాహుల్‌ను విమర్శించారు. రాహుల్ గాంధీ తన 'భారత్ జోడో యాత్ర'లో కూడా ఈ వివాదాస్పద చట్టంపై మౌనంగా ఉన్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీకి డిఎన్ఎ పరీక్ష చేయించాలని ఎల్‌డిఎఫ్ అనుకూల ఎమ్మెల్యే పివి అన్వర్ చేసిన ప్రకటనకు ప్రతిస్పందనగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఈ వ్యాఖ్య చేశారు.



## రిజర్వేషన్లు రద్దుకు మోదీ కుట్ర

మొదటి పేజీ తరువాయి...

కొనసాగిస్తామన్నారు. రిజర్వేషన్లు ఉండాలనేవాళ్ళు కాంగ్రెస్ కి, వద్దు అనేవాళ్ళు బీజేపీకి ఓటేయాలని సూచించారు. గత పదేళ్లుగా బీజేపీ ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేసిందని సీఎం రేవంత్ ఆరోపించారు. సీఏఏ, ఆర్టికల్ 370రద్దు, రైతుల చట్టాలు ..ఇలా ప్రతిపక్షాలు వద్దని వారించినా కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. రిజర్వేషన్లు రద్దు చేయాలనే భావాజాలంతో ఆర్ఎస్ ర్ఎస్ ఉందన్నారు. అప్పుల ఊబిలో నయా భారతాన్ని మోదీ తాకట్టు పెట్టారని సీఎం రేవంత్ ఆరోపించారు . 2014 నుంచి మోదీ ఒక్కరే 113 లక్షల కోట్ల అప్పులు చేశారని చెప్పారు. దేశం మీద 168 లక్షల కోట్లు భారం మోపారని తెలిపారు. జీఎస్టీ పేరుతో పన్నులు విధించి కేంద్రం ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. పిల్లలు వాడే పెన్సిల్ పై కూడా మోదీ జీఎస్టీ వేశారని..భక్తులమని చెప్పుకునే బీజేపీ చివరకు అగరబత్తులపై కూడా జీఎస్టీ వేసిందని విమర్శించారు. దానీ,అంబానీ,అమెజాన్ ల ఒత్తిడిలకు మోదీ సర్కార్ తలొగ్గిందని మండిపడ్డారు. మోదీ 10 సంవత్సరాలలో ప్రభుత్వం సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్మేశారని ఆరోపించారు. రూ.60 ఉన్న పెట్రోల్ రేటును ఇవాళ 110కి పెంచారని .. సామాన్యులు కూడా బతకలేని విధంగా నిత్యవసర ధరలు పెంచారని ధ్వజమెత్తారు. మళ్లీ మోదీ వస్తే దేశం సర్వనాశనమేనని అన్నారు. శసంపదను బీజేపీ ధనవంతులకు దోచిపెట్టిందని మండిపడ్డారు. దేశాన్ని, సంపదను కాపాడేందుకు కాంగ్రెస్ పోరాడుతోందన్నారు. మోదీ ప్రభుత్వం పదేండ్లలో 20 కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పి కేవలం 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందన్నారు. . ఢిల్లీ సరిహద్దులో లక్షల మంది రైతులు 16 నెలలు ధర్నా చేశారని ఆరోపించారు. రైతులను ఆదుకుంటామని చెప్పి 3 నల్ల చట్టాలు తెచ్చారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా.. కృష్ణా జలాల్లో వాటా వంటి అంశాలతో ఛార్జ్‌షీట్ లో పలు విషయాలను ప్రస్తావించింది.. వందేళ్లలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేయాలనేదే ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 2025కు వంద సంవత్సరాలు అవుతుంది. అందుకే రిజర్వేషన్లు రద్దు చేసేందుకు మోదీ కుట్ర చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో టూ థర్డ్ మెజార్టీ వస్తే.. రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ రేవంత్ రెడ్డి అన్నారు. అలా జరగకుండా ఉండాలంటే బీజేపీకి ఓటు వెయ్యొద్దంటూ సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాలు ఇస్తామని మోదీసర్కార్ మోసం చేసిందని.. కొందరి ఒత్తిళ్లకు మోదీ తలొగ్గారంటూ రేవంత్ పేర్కొన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు.. హామీ ప్రకారం పదేళ్లలో 20కోట్ల ఉద్యోగాలివ్వాలి.. కానీ 7 లక్షల ఉ ద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. అంతేకాకుండా.. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15లక్షలు వేస్తామన్నారు.. రూ.15 పైసలు కూడా వేయలేదన్నారు. అగ్గిపె÷-టటె, అగరుబత్తిపై కూడా జీఎస్టీ విధించారు.. నయా భారతాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారంటూ సీఎం రేవంత్ రెడ్డి÷ర్ అయ్యారు. పదేళ్లలో మోదీ రూ.113 లక్షల కోట్ల అప్పు చేశారు.. ఎల్ఐసీ సహా ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్నారన్నారు.. డబుల్ ఇంజిన్ అంటూ బీజేపీ ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రజలను మోసం చేసిందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని.. దేశ ఆస్తులు, సంపదను బడా వ్యాపారులకు అప్పగించాలని మోదీ ప్రభుత్వం చూస్తోందన్నారు.

## యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు లైన్ క్లియర్

### ఎట్టకేలకు పర్యావరణ అనుమతి లభ్యం విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు..!

హైదరాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం): గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు ఎట్టకేలకు పర్యావరణ అనుమతి లభించింది. పర్యావరణ అనుమతులను సిఫారసు చేస్తూ కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు చెందిన నిపుణుల కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో చివరి దశకు చేరుకున్న ప్లాంట్ పనులతో విద్యుత్ ఉత్పత్తి దిశగా అధికారులు అడుగులు వేసే అవకాశం ఉంది. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 2015లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు అదనంగా కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది. తాజాగా పవర్ ప్లాంట్ అంచనా వ్యయం రూ.50 వేల కోట్లకు చేరింది. యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణంలో పర్యావరణ ఉల్లంఘనలో జరిగాయని రెండు స్వచ్ఛంద సంస్థలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (%చీ+ు%)కి ఫిర్యాదు చేశాయి. దీంతో ఎన్జీటి యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణానికి పర్యావరణ అనుమతులను నిలిపివేసింది. పర్యావరణ అనుమతి కోసం తిరిగి టర్మ్ అండ్ రిఫరెన్స్(%ూూ=%) జారీ చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. అనుమతులు వచ్చేవరకు ప్లాంట్ నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశించింది. ప్లాంట్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తయినప్పటికీ విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో రాష్ట్ర అధికారులు గత ఏడాది నవంబర్ 8న మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపి పర్యావరణ అనుమతుల కోసం ప్రతిపాదనను కేంద్రానికి పంపారు. ప్రతిపాదనలను పరిశీలించిన నిపుణుల మదింపు కమిటీ ప్లాంటు రెండో దశ నిర్మాణానికి అనుమతులను సిఫార్సులను చేసింది. కొన్ని షరతులతో కూడిన అనుమతిని పర్యావరణ శాఖ మంజూరు చేసింది. పర్యావరణానికి ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని అనుమతులు సూచించింది. ముఖ్యంగా ప్లాంట్ పరిసరాల్లో మూడు వరుసల్లో మొక్కలు 2024 జూన్ నాటికి నాటాలని ఆదేశించింది. సామాజిక బాధ్యత కింద పనులు చేపట్టేందుకు వంద కోట్లును కేటాయించాలని సూచించింది. థర్మల్ కేంద్రం నుంచి వెలువడే బూడిదను వంద శాతం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అనుమతుల్లో పేర్కొంది. ప్లాంట్ కు 10 కిలోమీటర్ల లోపు ఉండే స్థానికుల ఆరోగ్యాన్ని కాపాడుతూ ఉచిత వైద్య సేవలు అందించాలని ఆదేశించింది.మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం పవర్ ప్లాంట్ నిర్మాణంపై విచారణకు ఆదేశించింది. థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు అందడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాలపై జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి విచారణ జరుపుతున్నారు.



## పదేళ్ల బీజేపీ పాలనలో భ్రష్టుపట్టిన దేశం

మొదటి పేజీ తరువాయి...

భర్తీ చేయడానికి మోదీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. భేటీ బచావో ? బేటీ పడావో అని నినాదమిచ్చారు.. మరి ఒక్క బేటీని అయినా బచాయించారా? ఒక్క బేటీ అయినా పడాయించారా? అని కేసీఆర్ ప్రశ్నించారు. ఒక పార్టీ ఏమో దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుగుద్ది.. ఇంకో పార్టీ ఏమో ఏ ఊరికి వెళ్తే ఆ ఊరి దేవుడి మీద ఒట్లు పెట్టుకుంటుందని కేసీఆర్ విమర్శించారు. ఒకడేమో ఓట్లు.. ఒకడేమో ఒట్లు ఇదే రాష్ట్రంలో జరుగుతుందని విమర్శించారు. అద్భుతమైన యాదాద్రి దేవాలయాన్ని నిర్మించుకున్నాం.. కానీ ఏనాడైనా దాన్ని ఓట్ల కోసం వాడుకున్నామా? అని ప్రశ్నించారు. ఒకడొచ్చి బీజేపీకి బీఆర్ఎస్ బీటీమ్ అని కొంతమంది అంటున్నారని.. కానీ భువనగిరిలో ఏం జరిగిందని గుర్తుచేశారు. ఇక్కడ బీజేపీ, కాంగ్రెస్ మిలాఖత్ అయిపోయి.. బీఆర్ఎస్ చైర్మన్‌ను దించేశారని అప్పుడు కాంగ్రెస్ నుంచి చైర్మన్, బీజేపీ నుంచి వైఎస్ చైర్మన్ అయ్యారని చెప్పారు. మరి ఎవరికి ఎవరు బీ టీమ్ అని ప్రశ్నించారు. ఇవాళ మోదీ ప్రభుత్వ హయాంలో రూపాయి విలువ పడిపోయింది.. మహిళలకు రక్షణ లేదు.. పేదరికం, నిరుద్యోగం పెరిగిపోతుంది.. ఇలా అనేక సమస్యలు ఉంటే, అదేమీ లేదన్నట్టుగా.. అక్షింతలు కలపాలి, తీర్థం పుచ్చుకోవాలి, ప్రసాదం తినాలి, ఊరేగింపులు తీయాలి అన్నట్టుగా బీజేపీ తీరు ఉందని విమర్శించారు. ఈ అక్షింతలు, ఈ పులిహోర, ఈ తీర్థాలు, కాషాయ జెండాల ఊరేగింపులు మన కడుపు నింపుతుందా? అని ప్రశ్నించారు. మన పొలాలకు నీళ్లను తీసుకొస్తుందా అని నిలదీశారు. ప్రతి బోర్‌కు మీటర్ పెట్టాలని.. లేదంటే నిన్ను పడగొడతా, నీ ఎమ్మెల్యేలను కొంటా అన్నట్టుగా మోదీ ప్రభుత్వం వ్యవహరించిందని కేసీఆర్ గుర్తు చేశారు. నా తలకాయ తెగిబడ్డాసరే రాష్ట్ర ప్రజలకు కరెంటు కావాలి? మీటర్ పెట్టనని స్పష్టం చేశానని చెప్పారు. ' ఇప్పుడు బీజేపీకి ఓటేస్తే ఏమంటారు.. మేం రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలని చెప్పినా కూడా మాకే ఓటేసింద్రు.. అందుకే తెల్లారి నుంచే మీటర్లు పెడతారు' అని కేసీఆర్ అన్నారు. అందుకే రైతులు ఆలోచించుకోవాలని సూచించారు. మోదీ వచ్చి రాగానే ఏడు మండలాలను తీసుకెళ్లి ఏపీకి ఇచ్చేశారని కేసీఆర్ తెలిపారు. 400 మెగావాట్ల సీలేరు ప్రాజెక్టును తీసుకెళ్లి ఆంధ్రాకు అప్పజెప్పారని మండిపడ్డారు. మోదీ లేకుండా, బీజేపీ లేకుండా ఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్న తెలంగాణకు బ్రహ్మాండంగా లాభం జరిగేదని అన్నారు. తెలంగాణ భారీగా నష్టపడ్డదే బీజేపీ కేంద్ర ప్రభుత్వం వల్ల అని వ్యాఖ్యానించారు. మళ్లీ సిగ్గులేకుండా ఓట్లు ఎలా అడుగుతున్నారని ప్రశ్నించారు. ఆనాడు తప్పిపోయి ఓటేస్తే నలుగురు ఎంపీలుగా గెలిచారు. వీళ్లు ఒక్క రూపాయి పనైనా చేశారా? ఇప్పుడు గెలిపిస్తే ఏం చేస్తారని విమర్శించారు. ' మా వయసు మీరిపోతుంది.. ఈ తెలంగాణ మీది.. భవిష్యత్తు మీది.. ఈ రాష్ట్రాన్ని ముందుకు నడిపేది మీరు.. పార్లమెంటులో ఏం జరుగుతుంది? ఎవరు గెలిస్తే మనకు మేలు జరుగుతుందనేది యువకులు ఆలోచించాలని' చెప్పారు.

## తెలంగాణలో 12 సీట్లు గెలవాల్సిందే

### మరోమారు ప్రధానిగా మోడీ రావాలి

### అవినీతిలో కూరుకుపోయిన బిఆర్ఎస్, కాంగ్రెస్

### రఘునందన్‌కు మద్దతుగా సిద్దిపేట సభలో అమిత్ షా

సిద్దిపేట, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం): లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు మరో పక్షం రోజుల సమయమే ఉండడంతో బీజేపీ అగ్ర నాయకత్వం తెలంగాణపై దృష్టి పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ బహిరంగ సభలు, రోడ్డు షోలు, వీధి సమావేశాలు, ఇంటింటి ప్రచారం ఉధృతం చేసింది. ఆయా సభలు, రోడ్డు షోల్లో పాల్గొనేందుకు బీజేపీ అగ్ర నాయకత్వం తరలివస్తోంది. మెదక్ పార్లమెంటు అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా సిద్దిపేట లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మరోసారి నరేంద్ర మోదీని ప్రధానిని చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. 400కు పైగా స్థానాల్లో భాజపాని గెలిపించాలని కోరారు. తెలంగాణలో కనీసం 12 సీట్లు గెలవాలని, మెదక్ భాజపా అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన 'భాజపా విశాల జన సభ'లో ప్రసంగించిన ఆయన తెలంగాణలో కనీసం 12 స్థానాల్లో భాజపాను గెలిపించాలని ఓటర్లను కోరారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి మోదీ కృషి చేశారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేయాలన్న పట్టుదలతో ముందుకెళ్తున్నారు. మోదీని మూడోసారి ప్రధానిని చేస్తే అవినీతి అంతానికి కృషి చేస్తాం. తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాల్సి ఉంది. మజ్లిస్‌కు భయపడటం వల్లే భారాస, కాంగ్రెస్ నిర్వహించడం లేదు. భాజపా అధికారంలోకి వచ్చాక సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కచ్చితంగా నిర్వహిస్తాం అని అమిత్‌షా అన్నారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేసేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏకతాటిపై నడుస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతిలో మునిగిపోయాయి. కాంగ్రెస్ నేతలు తెలంగాణను ఢిల్లీ ఏటీఎంగా మార్చారని అమిత్‌షా తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదిలా ఉంటే.. రాష్ట్రంలో ప్రధాని మోదీ మూడు రోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ నెల 30న ప్రధాని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఆందోల్‌లో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం, శేరిలింగంపల్లి పరిధిలోని ఐటీ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. మే3న వరంగల్ పార్లమెంటు పరిధిలో నిర్వహించే బహిరంగ సభలో మోదీ పాల్గొంటారు. అలాగే, నల్లగొండ, భువనగిరి నియోజకవర్గాల కోసం సంయుక్తంగా నిర్వహించే మరో సభకూ హాజరవుతారు. 4న నారాయణపేట, వికారాబాద్‌లో నిర్వహించే ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారు.

## కాంగ్రెస్ వారసత్వ పన్ను తీసుకురావాలని చూస్తోంది

మొదటి పేజీ తరువాయి...

కాపాడేందుకు వారసత్వ పన్నును రద్దు చేశారని, ఇప్పుడు కాంగ్రెస్ మళ్లీ ఆ పన్నుని తీసుకురావాలని భావిస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ మతప్రాతిపదికన విభజనకు అంగీకరించి దేశాన్ని విచ్ఛిన్నం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వానికి తమ డబ్బు వెళ్లకుండా రాజీవ్ గాంధీ వారసత్వ పన్నుని రద్దు చేశారని అన్నారు.కాంగ్రెస్ ఓవర్సీస్ చైర్మన్ శామ్ పిట్రోడా మాట్లాడుతూ.. అమెరికాలో వారసత్వ పన్ను ఉందని, ఇండియాలో కూడా తీసుకురావాలని కోరాడు. ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదస్పదం అయ్యాయి. ప్రజల సంపదను లాక్కునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ప్రధాని మోడీ ఓటర్లను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మరోవైపు రాహుల్ గాంధీ ఇటీవల సంపద సర్వే చేస్తాని, సంపద పునర్విభజన చేస్తామని చెప్పడం కూడా వివాదాస్పదంగా మారింది. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ప్రధాని మోడీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రాజస్థాన్ బన్స్వారాలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ.. " కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మన సంపదను చొరబాటుదారులు, ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి పంచాలని చూస్తోంది"అని ఆరోపించారు. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఈ దేశ వనరులపై ముస్లింలకు తొలిహక్కు ఉందనే వ్యాఖ్యలను ప్రధాని ప్రస్తావించారు. కాంగ్రెస్ మన తల్లులు, సోదరీమణులు మంగళసూత్రాలను, బంగారాన్ని లాక్కోవాలని చూస్తోందని విమర్శలు గుప్పించారు. ఇదిలా ఉంటే కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఓబీసీ రిజర్వేషన్ కోటాలో ముస్లిం కోటా వర్తింపచేస్తున్నట్లు ప్రకటించడం మరో వివాదాన్ని రాజేసింది. మతప్రాతిపదిక రిజర్వేషన్లను రాజ్యాంగం ఆమోదించదని, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం దీనికి వ్యతిరేకమని, ఇలా కాంగ్రెస్ దొడ్డిదారిన ముస్లిం కోటా తీసుకురావడం బాబాసాహెబ్‌కి వెన్నుపోటు పొడవడమే అని ప్రధాని ఆరోపించారు.

# రాజేంద్రనగర్‌లో రేవంత్ రెడ్డి రోడ్ షో



రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి. చిత్రంలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి, తదితరులు

రాజేంద్రనగర్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లి నుంచి హైదర్ గూడ చౌరస్తా వరకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రోడ్ షోకు అనూహ్య స్పందన లభించింది. హైదర్ గూడ చౌరస్తా లో జరిగిన కార్నర్ మీటింగ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ర్యాలీలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానిక ప్రజలు ఐదు వేల నుంచి ఆరు వేల మంది పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగం కాంగ్రెస్ నాయకులలో ఉత్తేజాన్ని నింపింది. ప్రజలకు భరోసాను కలిగించే విధంగా ఆయన మాట్లాడారు. మూసీ నది అభివృద్ధి కోసం లక్ష కోట్లు కేటాయిస్తాననడం స్థానిక ప్రజల్లో సంతోషాన్ని కలిగించింది. పిలిస్తే పలికే రంజిత్ సార్ ఇంటికి పోతే పలకరించి అయితే పని చేస్తాడని, వెంటనే స్పందిస్తాడని , అవతలి వారితో మాట్లాడతారని రంజిత్ రెడ్డి కోసం ముఖ్యమంత్రి ప్రసంగించినప్పుడు సభలో చప్పట్లు వినిపించాయి. ముఖ్యమంత్రి వెంట రోడ్ షోలో చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి , పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బి జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ లు ఉన్నారు.

### స్పృహ తప్పి పడిపోయిన కార్యకర్తను అంబులెన్స్ లో హాస్పటల్‌కు పంపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి :

హైదర్ గూడ చౌరస్తాలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుండగా కార్యకర్తల్లో ఉన్న ఓ వ్యక్తి స్పృహ తప్పి కింద పడిపోయాడు. గమనించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పృహ కోల్పోయిన వ్యక్తి కి నీళ్లివ్వాలని సూచించారు. స్థానిక పోలీసులను, నాయకులను పిలిచి తన కాన్వాయ్ లో ఉన్న అంబులెన్స్ ద్వారా హాస్పటల్ కు తీసుకెళ్లాలని పూర్వయించాడు. దీంతో వెంటనే స్పృహ తప్పి పడిపోయిన వ్యక్తిని స్థానిక పోలీసులు, నాయకులు హాస్పిటల్ కు తరలించారు . ఆ సమయంలో రేవంత్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు మార్మోగాయి. ర్యాలీలో స్థానిక నాయకులు ఎ. సదాలక్ష్మి, సానెం శ్రీనివాస్ గౌడ్, కోరని బాల్ రాజ్, ఎన్ ధనుంజయ్, బొక్క ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన సామ ఇంద్రపాల్‌రెడ్డి

హైదర్ గూడకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఉప్పర్‌పల్లికి చెందిన సామ ఇంద్రపాల్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. ముఖ్యమంత్రి కి సామ ఇంద్రపాల్ రెడ్డి శాలువా కప్పి పాదాభివందనం చేశారు. ఆయన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలను రోడ్ షోకు తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి కి స్వాగతం పలుకుతు ఇంద్రపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్లకార్డులు చేయించారు. ఉప్పర్ పల్లి , చింతల్ మెట్, భూపాల్ నగర్, ఎర్రబోడ తదితర ప్రాంతాలకు చెందిన వందలాది మంది నాయకులు, కార్యకర్తలు కలిసి ముఖ్యమంత్రి రోడ్ షో లో పాల్గొన్నారు.. అత్తాపూర్, బండ్లగూడ నాయకులు భారీ గజమాలతో ముఖ్యమంత్రి ని సన్మానించారు. సిక్కు సోదరులు రేవంత్ రెడ్డి కు తలపాగా దరింప చేశారు.



చేవేళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా మొయినాబాద్ మండలం పెద్ద మంగలారం కు చెందిన కొంపల్లి ఆనంత్ రెడ్డి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంకకు గురువారం నామినేషన్ సమర్పించారు.


బి. సతీష్


కె. వినోద్


బి. తరుణ్


డి. పవన్


బి. రాజ్ కుమార్


ఎ. రాహుల్


బి. భద్ర


బి. ఎం గణేష్

## జేఈఈ మెయిన్స్‌లో రాజేంద్రనగర్ గిరిజన ప్రతిభా కళాశాల విద్యార్థుల ప్రతిభ

రాజేంద్రనగర్, ఏప్రిల్25 (ప్రభాత ఉదయం) : జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలలో రాజేంద్రనగర్ గిరిజన ప్రతిభా కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. గిరిజన ప్రతిభా కళాశాలకు చెందిన 75 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్ పరీక్షలు రాయగా, అందులో 66 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగరవేశారు. వీరిలో కె. వినోద్ 96.86 పర్సంటైల్ సాధించి అందరి కంటే ముందు నిలిచారు. బి. సతీష్ 94.52 పర్సంటైల్, బి. రాజ్ కుమార్ 93.27, డి. పవన్ 93.06, బి. పవన్ 91.50, ఎం. గణేష్ 91.10, బి. తరుణ్ 92.80, ఎ. రాహుల్ 91.96 పర్సంటైల్ సాధించి ఎనిమిది మంది విద్యార్థులు 90 పర్సంటైల్ కంటే ఎక్కువ మార్కులు సాధించారు. అదేవిధంగా 80 శాతం పైన 17 మంది, 70 శాతం పైన 17 మంది ,60 శాతం పైన 14 మంది విద్యార్థులు మార్కులు సాధించి తమ కళాశాల ఘనతను పెంపొందించారని కళాశాల ప్రిన్సిపాల్ గట్టు సురేందర్ తెలిపారు ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గురుకుల ఉన్నతాధికారులు అభినందించి సన్మానించారు.


సహస్ర


సాహితీ

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన స్రవంతి, సాహితి

### శుభాకాంక్షలు తెలిపిన మూలమల్ల భీమిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఏ ఎం వి యుగంధర్

కొత్తకోట, ఏప్రిల్ 25(నమస్తే ఉదయం): ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన స్వర్గీయ మాజీ ప్రధానోపాధ్యాయులు భానుమూర్తి మనమరాలు సాహితి, రిటైర్డ్ ఉపాధ్యాయులు మూలమల్ల జగన్మోహన్ రెడ్డి మనవరాలు సహస్ర ప్రతిభ చాటారు. భాను మూర్తి కుమారుడు ఐటిఐ కళాశా ల ప్రిన్సిపాల్ గుణవర్ధన్ కూతురు సాహితి ఇంటర్ మొదటి సంవత్సరంలో470/465 ,మూలమల్ల జగన్మోహన్ రెడ్డి కుమారుడు రామ్ రెడ్డి స్రవంతి కూతురు మూలమల్ల సహస్ర470/467 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన సహస్ర, సాహితీలను గ్రామ మాజీ సర్పంచ్ మూలమల్ల భీమ్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మూలమల్ల చంద్ర శేఖర్ రెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్, పెద్దనాన్న మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, ప్రతిభ చాటిన సాహితీని పెదనాన్న, బి హెచ్ ఈ ఎల్ మాజీ ఈడి ఏఎంవి యుగంధర్ లు శుభాకాంక్షలు తెలియజేశారు. సహస్ర, సాహితీలు ఉన్నత చదువుల్లో సైతం రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇదివరకే గ్రామంలో ఎంతోమంది పిల్లలు వైద్య, ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రతిభను చాటి ఉన్నత విద్యను చదువుకోవటం ఎంతో అభినందనీయమని మూలమల్ల జగన్ మోహన్ రెడ్డి, మూలమల్ల భీమ్ రెడ్డి, బీహెచ్ఈఎల్ మాజీ ఈడి ఏ ఎం వి యుగంధర్,మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.



## వ్యవసాయ పంటల్లో అధిక ఉత్పత్తి, ఉత్పాదకతలకు వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి..

### వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం. వెంకటరమణ

రాజేంద్రనగర్,ఏప్రిల్ 25(ప్రభాత ఉదయం): వ్యవసాయ పంటల్లో అధిక ఉత్పత్తి, ఉత్పాదకతలు,లాభదాయకతలు సాధించేందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయం అవసరమైన వంగడాలని రూపొందించిందని వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.వెంకటరమణ అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో గురువారం బ్రీడర్ విత్తనాల ఉత్పత్తి,మినీ కిట్ల సరఫరాపై సమావేశం జరిగింది.ఈ సమావేశంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.వెంకటరమణ,పరిశోధన సంచాలకులు డాక్టర్ పి.రఘురామిరెడ్డి,సీడ్ రీసెర్చ్ ట్రైనింగ్ సెంటర్ సంచాలకులు (విత్తనాలు) డైరెక్టర్ పి.జగన్ మోహన్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వివిధ పంటలకు సంబంధించి నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి,మినీ కిట్ల సరఫరా తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం వెంకటరమణ మాట్లాడుతూ...రైతుల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి అందరూ కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులు కె.విజయ్ కుమార్,నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ రీజినల్ మేనేజర్ ఎ బ్రిటో,వితనాభివృద్ధి సంస్థ మేనేజర్ సంధ్యారాణి, తెలంగాణ స్టేట్ సీడ్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ కె.శంకరయ్య వివిధ ప్రైవేట్ రంగ సంస్థలు,సీడ్ మేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు,రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వ్యవసాయ అధికారులు,శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.



సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన రాజేంద్రనగర్ సర్కిల్ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి

## రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన రాజేంద్రనగర్ సర్కిల్ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి

### రేవంత్ రెడ్డికి పాదాభివందనం చేసిన సామ ఇంద్రపాల్ రెడ్డి

### ఇంద్రపాల్ రెడ్డి మనవాడు... కాంగ్రెస్ వాది..:సీఎం రేవంత్ రెడ్డి

రాజేంద్రనగర్,ఏప్రిల్ 25(ప్రభాత ఉదయం): తెలంగాణలో చేరికల రాజకీయం ఉత్కంఠను రేపుతున్నాయి. ఓవైపు లోక్ సభ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుండగా మరో వైపు నేతల జంపింగులు అంతే స్థాయిలో కంటిన్యూ అవుతున్నాయి.ఈ క్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి కి చెందిన జిల్లా సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామ ఇంద్రపాల్ రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరారు.గురువారం చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి రంజిత్ రెడ్డి నామినేషన్ వేసిన సందర్భంగా నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి సామ ఇంద్రపాల్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ముఖ్యమంత్రికి సామ ఇంద్రపాల్ రెడ్డి శాలువా కప్పి పాదాభివందనం చేశారు.ఆయన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలను రోడ్ షోకు తరలివచ్చారు.ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతు ఇంద్రపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్లకార్డులు ప్రదర్శించారు.అత్తాపూర్,బండ్లగూడ నాయకులు భారీ గజమాలతో ముఖ్యమంత్రిని సన్మానించారు.సిక్కు సోదరులు రేవంత్ రెడ్డికు తలపాగా ధరింపజేశారు.ఉప్పర్ పల్లి,చింతల్ మెట్,భూపాల్ నగర్,ఎర్రబోడ తదితర ప్రాంతాలకు చెందిన వందలాది మంది నాయకులు,కార్యకర్తలు కలిసి ముఖ్యమంత్రి రోడ్ షో లో పాల్గొన్నారు.



సమావేశం లో మాట్లాడుతున్న దుద్యాల లక్ష్మీనారాయణ

## బీసీ సామాజిక సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి: దుద్యాల లక్ష్మీనారాయణ

### ఈనెల 27న మొయినాబాద్‌లో సమావేశం

రాజేంద్రనగర్, ఏప్రిల్ 25(ప్రభాత ఉదయం) ఈనెల 27న మొయినాబాద్‌లోజరగబోయే బీసీ సామాజిక సమ్మేళనానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు దుద్యాల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గురువారం రాజేంద్రనగర్ లో జరిగిన బిజెపి అసెంబ్లీలో మీటింగ్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. బిజెపి ఓబీసీలకు ఆర్థికంగా రాజకీయంగా విద్యాపరంగా అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వారి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిగే రాజు, కొమురయ్య ,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కాడెం సుధాకర్, అసెంబ్లీ కో ఆర్డినేటర్ మహాలింగం,జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ వాసు ,జిల్లా సెక్రెటరీ నెల్లుట్ల జగన్, సంతోష్ గౌడ్, ఏం రమేష్, బి సిద్దేశ్వర్, అనురాధ, బీబీనగర్ మోహన్ ,మల్లేష్ చారి, విజయరావత్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ప్రతిభచాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25(ప్రభాత ఉదయం)ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ప్రతిభను చాటారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో మంచి మార్కులు సాధించడం పట్ల జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి హృదయరాజ్ విద్యార్థులను అభినందించారు.

### ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో....

ఎంపిసి విభాగంలో మానవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని కె.దృవతార 464/470, అయిజ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి కె.సతీష్ 463/470 మార్కులు సాధించి జిల్లా టాపర్ గా నిలిచారు. బైపీసి విభాగంలో అయిజ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని కె.రేణుక 428/440, గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని కే.సిందూ 427/440, సిఇసి విభాగంలో గద్వాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి సి.పాండు 450/500, ధరూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని రజిత 448/500, హెచ్ ఇసి విభాగంలో గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి కె.రాము 457/500, గద్వాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని కవిత 431/500 మార్కులు సాధించి టాపర్ లుగా నిలిచారు.

### ఇంటర్ సెకండియర్ లో....

ఎంపిసి విభాగంలో ధరూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని రమీజ 961/1000, గద్వాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని శ్రీవిద్య 959/1000, బైపీసి విభాగంలో ధరూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని కె.సునీత 942/1000, అలంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని హిమబిందు 941/1000 మార్కులు సాధించారు. సిఇసి విభాగంలో అయిజ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి బి.రవి 934/1000, గద్వాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విశాలి 902/1000 మార్కులు సాధించారు. హెచ్ఇసి విభాగంలో గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇ.శ్రీకాంత్ 923/1000 , కె.హరికృష్ణ 915/1000 మార్కులు సాధించారు.

# చేవెళ్లలో ప్రతి గల్లీ అభివృద్ధి మా ప్రభుత్వం బాధ్యతే

### చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి

### ఆరు గ్యారంటీలు పక్కగా అమలు చేస్తాం...

### కాంగ్రెస్ మేనిఫెస్టో చూసి బిజెపికి వణుకు..



నామినేషన్ పత్రాలను సమర్పిస్తున్న చేవెళ్ల ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి రంజిత్ రెడ్డి, చిత్రంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ విద్యాసంస్థల చైర్మన్ మహమ్మద్ ఫయీమ్ ఖురేషి



ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న డాక్టర్ రంజిత్ రెడ్డి

రాజేంద్రనగర్,ఏప్రిల్ 25(ప్రభాత ఉదయం): కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను పక్కగా అమలు చేస్తాంమని,ప్రతి ఒక్కరికి అందే బాధ్యత తనదేనని చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు.గురువారం రాష్ట్ర మైనార్టీ గురుకుల విద్యాసంస్థల వైస్ చైర్మన్ మహమ్మద్ ఫయీమ్ ఖురేషి,వికారాబాద్ డీసీసీ అధ్యక్షుడు,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి రాజేంద్రనగర్ రిటర్నింగ్ కార్యాలయంలో రంజిత్ రెడ్డి రిటర్నింగ్ అధికారికి రెండు నామినేషన్ల పత్రాలను జిల్లా కలెక్టర్,ఎన్నికల రిటర్నింగ్ అధికారి శశాంకకు అందజేశారు.అనంతరం మీడియా పాయింట్ లో డాక్టర్ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ...తాము ఆరు గ్యారంటీల్లో నాలుగు గ్యారంటీలను అమలు చేశామని..మిగతా రెండు గ్యారంటీల అమలు త్వరలోనే అందిస్తామని తెలిపారు.తనకు చేవెళ్లలో ప్రధాన పోటీ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అని వివరించారు.దేశంలోని అన్ని వర్గాల అభివృద్ధికి రాహుల్ గాంధీ పాంచ్ న్యాయ్ పేరుతో మేనిఫెస్టో తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని గడ్డం రంజిత్ రెడ్డి తెలిపారు. ముస్లింలు,సిక్కులు ఇతర వర్గాల ప్రజలు బయటకు వచ్చి తమకు నచ్చిన పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటిస్తారని వెల్లడించారు. అదేవిధంగా తాము ఇంటింటికి ప్రచారం చేసేలా ప్రణాళికలు రచిస్తున్నామని వివరించారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలిచి పార్టీకి పూర్వ వైభవం వస్తుందని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీ మధ్య పోటీ ఉంటుందని పేర్కొన్నారు.హా

# బంధుత్వం కన్నా పార్టీ ముఖ్యం

## మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



పార్టీ శ్రేణు లను ఉద్దేశించి ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



సమావేశంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

### అభివృద్ధి చేశా ఓట్లు బి ఆర్ ఎస్ కు వేయండి. ప్రాణం ఉన్నంత వరకు బరాసలో ఉంటా: మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

మక్తల్, ఏప్రిల్ 25(ప్రభాత ఉదయం) బంధుత్వం కన్నా, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలని తన తండ్రి చిట్టెం నర్సిరెడ్డి చెప్పిన మాటలకు కట్టుబడి పార్టీ ఏదైన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండి అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తానని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గతంలోనే అరుణమ్మను ఎంపిగా పోటి చేసిన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఓడించామని .ఇప్పుడు కూడా ఓడిస్తా అన్నారు పార్టీ మారుతా అని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తను ఖండిస్తూ తను పార్టీ మారుతా అన్నవాళ్ల చెంప చెల్లుమని పిస్తా తన బోందిలో ప్రాణం ఉన్నంత వరకు బరాస అద్యక్షుడు కేసీఆర్ అధ్యక్షతన కలిసి తోకలిసి పని చేస్తాఅని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రేడ్డి అన్నారు. గురువారం మద్యాహ్నం మక్తల్ పట్టణంలోని రవి కన్వెన్షన్ హాల్లో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్లమెంటు ఎన్నికల మండల బి.ఆర్.ఎస్ పార్టీ సన్నాక సమావేశం జరిగింది . ఈకార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రాంమోహన్ రెడ్డి,యస్ రాజేందర్ రెడ్డి లు పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం తేగించి పోరాటం చేసి సాగునీటి రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన కేసీఆర్ ప్రభుత్వాని ప్రజలు ఎన్నడూ మరువరని కెసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి మరోసారి తనను గెలిపించాలని తన హయాంలో కోట్లాది రూపాయల నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చేశానని ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి, అన్నారు. పదేండ్ల కాలంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు, రైతులు, విద్యార్థులు వ్యాపారస్తులు సంతోషంగా ఉండేవారని ,కాంగ్రెస్ అధికారంలో వచ్చే ఐదు నెలలకే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ప్రజలు వచ్చి కొడుతున్నారని, రాష్ట్రంలో తాము చేసిన అభివృద్ధిని ప్రజలు మరువలేక పోతున్నారని కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు విడమరిచి చెప్పి ఓట్లు అడగాలని నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు.



కుటుంబ సభ్యులకు వి సంకీర్త్, చల్లా వేణుగోపాల్

## ఇంటర్మీడియట్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులు

శంషాబాద్, ఏప్రిల్ 25(ప్రభాత ఉదయం) శంషాబాద్ కు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ లో ప్రతిభ చాటారు. నారాయణకు జూనియర్ కళాశాలలో చదివిన చల్లా వేణుగోపాల్ ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు 455 మార్కులు సాధించారు. సంకీర్త 383 మార్కులు సాధించారు. వేణుగోపాల్, సంకీర్త్ లను కళాశాల యాజమాన్యాలు కుటుంబ సభ్యులు అభినందించారు. కుటుంబ సభ్యులు రమాదేవి, భవాని శ్రీనివాస్, వినీల లు వేణుగోపాల్, సంకీర్త లకు శుభాకాంక్షలు తెలిపారు.



## ముగిసిన నామినేషన్ ఘట్టం

### చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన రంజిత్ రెడ్డి

కూకట్‌పల్లి, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం): చేవేళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గురువారం రాజేంద్రనగర్ ఎమ్మార్వో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ శశాంకకు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రావు, యువనాయకుడు ఫైయిమ్ తో కలిసి 2వ సెట్ నామినేషన్ సమర్పించారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ,తెలంగాణ టిఎంఆర్ఈఐఎస్ అధ్యక్షులు ఫాయీమ్ ,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.



## నిర్మాణదారుల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా...

### నేరేడ్కో తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ డా. సత్యం శ్రీరంగం...

### అసోసియేషన్ అధ్యక్ష భాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహిస్తా.. నేరేడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మి నారాయణ...

కూకట్‌పల్లి, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం) నిర్మాణదారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని నేరేడ్కో తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ డా. సత్యం శ్రీరంగం అన్నారు. నేరేడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం హెూటల్ ఎస్విఎం గ్రాండ్, ఆల్విన్ క్రాస్ రోడ్స్, మియాపూర్‌లో బుధవారం రాత్రి జరిగింది. వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ సలహాదారు డా. సత్యం శ్రీరంగం వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ కొత్త ఎక్సిక్యూటివ్ కమిటీని మరియు కొత్తగా చేరిన సభ్యులను పరిచయం చేసారు. ఈ కొత్త కమిటీలో నేరేడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా లక్ష్మీనారాయణ, నేరేడ్కో తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ గా డా. సత్యం శ్రీరంగం గార్లను నియమించినందుకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సలహాదారు డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నిర్మాణదారుల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నిర్మాణదారులకు అనుమతులు త్వరితగతిన వచ్చే విధంగా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, చైర్మన్ ప్రేమ కుమార్, వైస్ చైర్మన్ వడ్డేపల్లి రంగారావు, సలహాదారులు చెన్నారెడ్డి, నర్రా నాగేశ్వర రావు, ట్రెజరర్ సుభాష్ బాబు, ఉపాధ్యక్షులు కోటేశ్వర రావు, మన్నే రవి, వెలువోలు శ్రీనివాస రావు, కార్యనిర్వాహక కార్యదర్శులు నరేంద్ర ప్రసాద్, నరసింహ రెడ్డి, ధీరజ్ కుమార్ మరియు పెద్దఎత్తున బిల్డర్స్ పాల్గొన్నారు.



### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి

## అడ్మినిస్ట్రేషన్‌పై స్పష్టత లేదు

### కాంగ్రెస్ పార్టీ అంటేనే కరువు పార్టీ.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి

### కాంగ్రెస్ పాలనలో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు

### మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

కూకట్‌పల్లి, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం): ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి మంత్రులకు అడ్మినిస్ట్రేషన్ ఎలా చేయాలనే దానిపైనే స్పష్టత లేదని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎద్దేవ చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం పరిధిలోని ఆరుగురు ఎమ్మెల్యేలు మాజీమంత్రి చామకూర మల్లారెడ్డి మొదలుకొని ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు , సుధీర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి కేపి వివేకానందగౌడ్, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజు, దయానంద్ , కంటోన్మెంట్ బి ఆర్ఎస్ అభ్యర్థిని నివేదిత తో పాటు కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని 9 మంది బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు ముఖ్యనాయకులు ఏకతాటిపైకి వచ్చి మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని దిమా వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది ఏళ్ల పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పాలనపరమైన ఎన్నో సంస్కరణలు తీసుకొని వచ్చామని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రాగానే ఎండిపోయిన చెరువులు, వెలగని విద్యుత్ కాంతులు, సకాలంలో అందని సంక్షేమ పథకాలతో రాష్ట్ర అతలాకుతలమవుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పాలనలో ప్రజలు అసహనం చెందారని వారికి ఆశ చూపి ఇస్తానన్న పథకాలను ఒకటి కూడా ఇవ్వకపోవడంతో ఈసారి కాంగ్రెస్ పార్టీని గెలిపించే వారే కరువయ్యారని అన్నారు. ఎంపీ గా పోటీ చేసేందుకు ప్రధాన పార్టీలకు అభ్యర్థులు కరువయ్యారని బిజెపి నుంచి ఈటల రాజేందర్, కాంగ్రెస్ నుంచి సునీత మహేందర్ రెడ్డి ఇద్దరు కూడా స్థానికేతరులు అని అన్నారు. మల్కాజ్గిరి ప్రజలందరూ తమ ఎమ్మెల్యేలను ఎలా గెలిపించారు తనని కూడా గెలిపించి ఆశీర్వదించాలని వారు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే కాకుండా పార్లమెంటులో ప్రజా సమస్యలపై కొట్లాడుతానని వెల్లడించారు.



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

## ధర్మగిరి ధరణి మాత ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

### అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

శంషాబాద్, ఏప్రిల్ 25(ప్రభాత ఉదయం) శంషాబాద్ పట్టణంలోని శ్రీ ధర్మగిరి సాయిబాబా ఆలయంలో గురువారం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పౌండర్ ట్రస్ట్ ధరణి మాత ట్రస్ట్ బోర్డు సభ్యుడు బొప్పనాడు శివ సాయి దత్తు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెల్లవారుజామున మహాగణపతి పూజ అనంతరం సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు హారతి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. శంషాబాద్ పురపాలక సంఘంలోని వివిధ ప్రాంతాలతో పాటు మామిడిపల్లి. జల్పల్లి. మైలార్దేవ్పల్లి తదితర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సాయి నామ స్మరణతో ఈ ప్రాంతం మారుమోగింది .

## ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ బిఎస్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25(ప్రభాత ఉదయం)మే నెల 13న సార్వత్రిక (లోక్ సభ) ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా జిల్లాలోని రెండు నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.యం. సంతోష్ గురువాం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో పురుషులు 1,25,639 మంది, మహిళలు 1,30,978 మంది, ఇతరులు 11 మొత్తం 2,56,628 మంది ఓటర్లు ఉన్నట్లు, అలాగే అలంపూర్ నియోజకవర్గంలో పురుషులు 1,17,997 మంది, మహిళలు 1,21,074 మంది, ఇతరులు 08 మొత్తం 2,39,079 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. ఈనెల 26 నుంచి 30 వరకు (05) రోజులపాటు ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు ఓటర్లకు స్లిప్పులు అందజేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న గద్వాల జిల్లా కలెక్టర్ బిఎస్ సంతోష్



కలెక్టర్‌కు మహబూబ్ నగర్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి బీఫామ్ అందజేస్తున్న మహిళా ప్రతినిధులు

## మహబూబ్ నగర్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వంశీచందర్ రెడ్డి బిఫాంను రిటర్నింగ్ అధికారికి అందజేసిన కాంగ్రెస్ మహిళా నాయకురాలు

మహబూబ్ నగర్, ఏప్రిల్ 25(ప్రభాత ఉదయం) మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అభ్యర్థిత్వ బిఫాం పత్రాలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రవి గుగులోత్ కు నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి,గద్వాల,మహబూబ్ నగర్,నారాయణ పేట జిల్లాల జడ్పీ చైర్మన్లు సరిత,స్వర్ణ సుధాకర్ రెడ్డి,వనజమ్మలతో కలిసి గురువారం వంశీచంద్ రెడ్డి సతీమణి చల్లా అశ్లేషా రెడ్డి అందజేశారు.

## గ్రాడ్యుయేషన్ విద్యార్థుల పట్టుదలను పెంచుతుంది

### నారాయణ కళాశాలల ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి

### అత్తాపూర్ నారాయణ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు..

రాజేంద్రనగర్,ఏప్రిల్ 25(ప్రభాత ఉదయం): అత్తాపూర్ నారాయణ పాఠశాలలో గురువారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ప్రి ప్రైమరీ విద్యార్థులు గ్రాడ్యుయేట్ దుస్తువులు ధరించి సందడి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోనల్ పాఠశాలల ఏజీఎం శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు.పైతరగతులకు ప్రమోట్ అయినా విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రాడ్యుయేషన్ అనేది విద్యార్థి జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని,ఇది విద్యార్థులలో విద్యను,పట్టుదలను పెంచుతుందని అన్నారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో బాగ ఆకట్టుకున్నాయి..ఈ కార్యక్రమంలో ఎజియం శ్రీనివాస రెడ్డి,ప్రిన్సిపల్ మధుమతి,కో- ఆర్డినేటర్స్ ఫర్జాన,రష్మిక,వైస్ ప్రిన్సిపల్స్ నైల, విద్యాదేవి,ఏఓ సుదర్శన్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేస్తున్న నారాయణ కళాశాలల ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి



సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. “RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.